క్లుప్తంగా...

'తానా' అంతర్జాతీయ సమ్మేళనానికి కవయిత్రి లహరి



అబిడ్స్: తానా అంతర్జాతీయ కవయిత్రుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా నగరానికి చెందిన ప్రముఖ కవయిత్రి ఎస్.లహరి ఎంపికయ్యారు. ఉత్తర అమెరికా 'తానా' వారు సెప్టెంబర్ 24 తేదీన 'నారీ సాహిత్య భేరీ' అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనంలో లహరి ప్రత్యేక అతిథిగా పాల్గొనాలని 'తానా'సంస్థ ఆహ్వానించింది. ఈ సందర్భంగా కవయిత్రి లహరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన కవయిత్రుల సమ్మేళనంలో తాను పాల్గొని తన కవిత్వం వినిపించడానికి విశిష్టమైన స్థానాన్ని కల్పించిన 'తానా'అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయ కర్త చిగురుమళ్ల శ్రీనివాస్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. 14 గంటల పాటు నిర్విరామంగా జరిగే సాహిత్య సమ్మేళనంలో భారత్ తో పాటు 15 దేశాలకు చెందిన కవయిత్రులు, రచయిత్రులు పాల్గొంటారని తెలిపారు.

ఏఎన్ఎం నోటిఫికేషన్ గడువు పొడిగించాలి

సుల్తాన్‌బజార్: ఏఎన్ఎం నోటిఫికేషన్ పొడిగించాలని, పీఆర్సీ బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరుతూ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీ) ఆధ్వర్యంలో మంగళవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గడాల శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ..సమ్మె కాలపు వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. 2021 పీఆర్సీకి సంబంధించిన బకాయిలను చెల్లించాలన్నారు. ఏఎన్ఎం నోటిఫికేషన్ రద్దు చేయాలని తాము డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఏఎన్ఎంలు నోటిఫికేషన్ ఇచ్చిన పోస్టులకు అప్లై చేసుకునే సమయంలో సర్టిఫికెట్లు లేటుగా ఇవ్వడం మూలంగా గడువు పూర్తయిందని దానిని పొడగించాలని కోరారు. యూనియన్ నాయకులు కుమారస్వామి, కిరణ్మయ్, లక్ష్మి, రమా, నాగమణి పాల్గొన్నారు.

అభినందనలు



చార్మినార్: పార్లమెంటు, శాసనసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నందున ఎమ్మెల్సీ కవితను మంగళవారం బీఆర్ఎస్ మొఘల్‌పురా డివిజన్ అధ్యక్షుడు పుప్పాల రాధాకృష్ణ కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని..ఈ సంవత్సరం మార్చి 10న కవిత జంతర్ మంతర్ వద్ద చేసిన దీక్ష ఫలితమేనన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



బస్తీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, కార్పొరేటర్ సమీనా బేగం

యాకుత్‌పురా: బస్తీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అధికారులకు సూచించారు. నియోజకవర్గం పరిధిలోని తలాబ్‌చంచలం డివిజన్‌లో మంగళవారం ఆయన కార్పొరేటర్ డాక్టర్ సమీనా బేగంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న నాలా, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో మజ్లిస్ పార్టీ ఆమన్‌నగర్–బీ ఏరియా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ మోహినుద్దీన్, ఇంజినీరింగ్, జలమండలి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే మహిళా బిల్లు



అబిడ్స్: ఎమ్మెల్సీ కవితతోనే దేశంలోని బీజేపీ ప్రభుత్వం తలొగ్గి మహిళా బిల్లుకు ఆమోదం తెలిపిందని నగర గ్రంథాలయ శాఖ డైరెక్టర్, గోషామహల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు మమతాగుప్తా పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళాబిల్లు ప్రవేశపెట్టడంతో మమతాగుప్తా ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మమతాగుప్తా మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా ఎమ్మెల్సీ కవిత చేసిన పోరాటం అమోఘమన్నారు.



జాంబాగ్‌లో..



ఇమాంపురాలో.. మదిర సత్యనారాయణ

గణనాథుడికి ఘనంగా పూజలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వినాయక చవితి పండగను సోమ, మంగళవారాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఇళ్లల్లో, మండపాలల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మండపాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న దత్తాత్రేయ, ఈటల రాజేందర్



మహేష్‌నగర్‌లో..



గౌలిపురా మార్కెట్‌లో.. ఆలే భాస్కర్ రాజ్, ఆలే జితేంద్ర తదితరులు



గోల్కొండలో వీరబ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో..



ట్రూప్‌బజార్‌లో..



గోల్కొండ మోహలాగంజ్‌లో..



పూజల్లో.. సత్యనారాయణ, శ్రీహరి



దూద్‌బౌలి సీతల్‌మాత ఆలయంలో..



హనుమాన్‌నగర్‌లో..



దబీర్‌పురా భారత నవయుగ సమాజ్ ఆధ్వర్యంలో..



జైగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో.. గోపాల్‌జీ, ఉమాశంకర్ తదితరులు

మాజీ హోంగార్డుపై ఫైనాన్షియర్ల దాడి

– చికిత్స పొందుతూ మృతి

సంతోష్‌నగర్: ఒవైసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ మాజీ హోంగార్డు మృతి చెందిన ఘటన ఐఎస్‌సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఐఎస్‌సదన్ భానునగర్‌కు చెందిన మహ్మద్ అఫ్జల్ కుమారుడు మహ్మద్ రిజ్వాన్ (32) కొన్నేళ్లు హోంగార్డుగా పని చేశాడు. రిజ్వాన్‌కు రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో రెండున్నరేళ్లుగా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 11న సలీం అనే వ్యక్తి వచ్చి మహ్మద్ రిజ్వాన్ మాట్లాడుకుందామని నాంపల్లి బజార్‌ఘట్‌కు తీసుకెళ్లారు. అక్కడ సలీంతో పాటు మరికొందరు యువకులు మహ్మద్ రిజ్వాన్‌ను తీవ్రంగా కొట్టి ఈనెల 12న రిజ్వాన్ తండ్రి మహ్మద్ అఫ్జల్‌కు ఫోన్ చేసి మీ కుమారుడు బజార్‌ఘట్ వద్ద ఉన్నాడని పిలిపించారు. అనంతరం మహ్మద్ రిజ్వాన్ తమకు లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఆ డబ్బులు చెల్లిస్తేనే రిజ్వాన్‌ను వదిలిపెడుతామని అక్కడున్న యువకులు తండ్రి అఫ్జల్‌కు తెలిపాడు. తన వద్ద అన్ని డబ్బులు లేవని.. రూ.3 లక్షలు చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో అఫ్జల్ ఆన్‌లైన్ ద్వారా రూ.లక్షను ఒకరికి ట్రాన్స్‌ఫర్ చేశాడు. మిగతా రూ.లక్షను కుమారుడు మహ్మద్ రిజ్వాన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయగా..అందులో నుంచి రూ.50 వేలు ఒకరికి, రూ.50 వేలు మరొకరికి అందించాడు. మిగతా లక్ష రూపాయలను తర్వాత చెల్లిస్తానని చెప్పడంతో 13న సాయంత్రం మహ్మద్ రిజ్వాన్‌ను వదిలేశారు. ఈ విషయం పోలీసుల దాక వెళితే తండ్రి, కొడుకులను ఇద్దరిని చంపేస్తామని ఫైనాన్షియర్లు హెచ్చరించడంతో చేసేదేమి లేక ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వచ్చిన తర్వాత రిజ్వాన్ ఆరోగ్యం విషమించడంతో కుటుంబసభ్యులు ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించడానికి తీసుకెళ్లారు. రిజ్వాన్ ఒంటిపై తీవ్రమైన గాయాలను గమనించిన వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేస్తేనే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. రిజ్వాన్‌ను కుటుంబసభ్యులు ఒవైసీ ఆసుపత్రిలో ఈనెల 16న చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 18న రిజ్వాన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తండ్రి అఫ్జల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని..త్వరలో నిందితులను అదుపులోకి తీసుకుంటామని ఐఎస్‌సదన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ తెలిపారు.



మహ్మద్ రిజ్వాన్ (ఫైల్)

తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలి

చాంద్రాయణగుట్ట: తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో ఫలక్‌నుమాలోని ప్రెసిడెన్సీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎప్పటికప్పుడు రక్తమార్పిడి అవసరమయ్యే ఈ వ్యాధిగ్రస్తుల కోసం రక్తం సేకరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. 462 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ తెలిపారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రసూల్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు పేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: సంక్షేమ పథకాలు పేదలకు వరమని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన టోలిచౌకి మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా కార్వాన్ నియోజకవర్గంలో వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా వైద్య చికిత్సలకు అవసరమైన డబ్బు నేరుగా చికిత్స చేయించుకున్న ఆస్పత్రి పేరుమీదనే చెక్కు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ తదితరులున్నారు.

ఘనంగా విశ్వకర్మ నవరాత్రి వేడుకలు



వేడుకల్లో పాపాజ్జి, కామాక్షి పీఠాధిపతులు కనకచారి తదితరులు

జియాగూడ: జియాగూడలోని నందికొండ పాపాజ్జి, కామాక్షి పీఠంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కామాక్షి ఆలయంలో యజ్ఞ మహోత్సవం, విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, పీఠాధిపతి కనకచారి నేతృత్వంలో సదానందచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ, డివిజన్ అధ్యక్షుడు నరహరి చారి, కార్వాన్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లపల్లి నర్మద, శ్రీనివాస్, సుకన్య, విజయలక్ష్మి, హేమలత, ఉమేష్, యాదయ్య పాల్గొన్నారు.

అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బిషప్ దాసన్న తదితరులు

గన్‌ఫౌండ్రీ: రాబోయే ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ఇండియన్ ప్రజాకాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మంగళవారం గన్‌ఫౌండ్రీలోని సూర్యలోగ్ కాంప్లెక్స్‌లోని పార్టీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బిషప్ దాసన్న మాట్లాడుతూ.. అక్టోబర్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటికి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరగలేదన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్, సలహాదారులు దేవసేన, యువజన విభాగం ప్రతినిధులు నవీన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



సచిన్ పైలట్‌ను సత్కరిస్తున్న వెంకటేష్ తదితరులు

నాంపల్లి: తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాజస్తాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ వ్యాఖ్యానించారు. సోమవారం నాంపల్లిలోని యూసుఫియన్ దర్గా, దేవీభాగ్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాబోయే కొన్ని నెలల్లో ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, మిజోరాం, తెలంగాణ ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాడుతాయని ఆయన జోస్యం చెప్పారు. సీడబ్ల్యూసీ సమావేశాలను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించుకున్నామని, తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభను చూశాక తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ వైపు ఉందన్న విషయం స్పష్టం అవుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆకాంక్షలు కాంగ్రెస్ ద్వారానే నెరవేరుతాయనే విశ్వాసం ప్రజల్లో బలంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మహ్మద్ ఫిరోజ్ ఖాన్, నేతలు జి.వెంకటేష్, మాదాసు మహేష్, నరేష్, క్రాంతి సింగ్, లక్ష్మణ్ లాల్, తీరత్‌లాల్, వసీం తదితరులు పాల్గొన్నారు.

జీఎన్ఐటీఎస్‌లో 'ఐసీటీ టూల్స్ అండ్ వర్చువల్ ల్యాబ్స్'



కార్యక్రమంలో రూపేష్‌కుమార్ తదితరులు

గోల్కొండ: విద్యారంగం, పరిశోధనతో పాటు పారిశ్రామిక రంగంలో ఎన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, వర్చువల్ ల్యాబ్స్ కీలక పాత్ర పోషిస్తాయని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి జయలక్ష్మి అన్నారు. మంగళవారం షేక్‌పేట్‌లోని జీఎన్ఐటీఎస్‌లో ఐసీటీ టూల్స్ అండ్ వరుచ్యరల్ ల్యాబ్స్ అనే అంశంపై కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వరుచ్యరల్ ట్రైల్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని పరిశోధనలు కూడా చేసి సరికొత్త విషయాలను కనిపెట్టవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టీస్ క్లాప్ అండ్ హకూబ్స్ ఐడబ్ల్యూఎస్ రిసోర్స్ అధికారులు రిషికపాల్, ప్రొడక్టు మేనేజర్ సురేష్‌బూటాని, సీనియర్ టెక్నికల్ స్పెషలిస్టు ప్రేరిత్ పట్నాగర్ పాల్గొన్నారు.



మెగా హార్ట్ హెల్త్ వెల్త్ వర్క్‌షాప్‌లో యోగా థెరపిస్ట్ ప్రభాకర్ మాడికర్ పైల్ల సుదర్శన్‌రెడ్డి తదితరులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

అబిడ్స్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ అంతర్జాతీయ యోగా థెరపిస్ట్ ప్రభాకర్ నాడికర్ పేర్కొన్నారు. అబిడ్స్ మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో తెలంగాణ యోగా టీచర్స్ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు పి.రవికిశోర్, ప్రధాన కార్యదర్శి సత్యారెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు బిజుభూష్ పురోహిత్, ఛలపతిరావు, ఎస్ఎస్ వై.రాజు, రవికుమార్‌ల ఆధ్వర్యంలో మెగా హార్ట్ హెల్త్ అండ్ వెల్త్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించారు. ప్రభాకర్ మాడికర్ మాట్లాడుతూ.. యోగాసనాలతో పాటు ప్రాణాయమం, ఆహార అలవాట్లు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా మెథడిస్ట్ కళాశాల కరస్పాండెంట్ కొడాలి కృష్ణారావు, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ సచ్చింద్రనాథ్ కార్యక్రమానికి చేపట్టిన సహకారాన్ని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పైల్ల సుదర్శన్‌రెడ్డి, ముద్రప్రకాష్, యశోద ఆస్పత్రి డాక్టర్ మహ్మద్, నిఖిల్‌రెడ్డి, అబ్దుల్, హనుమాన్, డాక్టర్ రత్నా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాగాలాండ్ పీసీసీ అధ్యక్షులు ఎస్.ఎస్.జమీర్ తదితరులు

గౌలిపురా: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నాగాలాండ్ పీసీసీ అధ్యక్షుడు ఎస్.ఎస్.జమీర్ అన్నారు. యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమితులైన ఎస్.ఎస్. జమీర్ ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు సోమవారం గౌలిపురా డివిజన్ హనుమాన్‌నగర్‌లోని సాయికృప వసంత బాంకెట్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆరు పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందన్నారు. మజ్లిస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు రాజకీయ పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని ఆనయ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లం భాస్కర్, మామిడి కృష్ణ కుమార్, ముత్యం యాదవ్, రాజు యాదవ్, సయ్యద్ ముస్తాఫా ఖాద్రీ, దిలావర్ హుస్సేన్, అల్లం రాకేశ్, కీర్తి వినయ్, సుభాష్, శ్యామ్‌రావుముదిరాజ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



కాంగ్రెస్ నాయకులతో కృష్ణ తదితరులు

గోల్కొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కురకుల కృష్ణ అన్నారు. మంగళవారం బంజావాడీలో కార్వాన్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు వేలాదిగా కాంగ్రెస్ అభిమానులు తరలివచ్చారని అన్నారు. ఈ సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ పార్టీలో ఓటమి భయం ఇప్పుడే పట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలలో రైతుబంధు అత్యంత ప్రధానమైనదని ఆయన అన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన మాట ఏనాడు తప్పలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.రవీందర్, చంటి బాబు తదితరులున్నారు.

ఉత్సవాల నేపథ్యంలో ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్‌మార్చ్‌లో ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న డీసీపీ సాయి చైతన్య, ఆర్ఏఎఫ్ బలగాలు

సుల్తాన్‌బజార్: గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండుగల నేపథ్యంలో మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈస్ట్‌జోన్ డీసీపీ సునిల్ దత్ నేతృత్వంలో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ..ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించుకునేందుకు ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించామని తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. సుల్తాన్ బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ ముత్తులతో పాటు పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

ధూల్‌పేటలో..

అబిడ్స్: ధూల్‌పేట్‌లో ర్యాపిడ్ యాక్షన్ పోలీసు బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. ధూల్‌పేట్, అప్పర్ ధూల్‌పేట్, జాలిహనుమాన్, మంగళ్‌హాట్ ప్రాంతాల్లో గోషామహల్ డివిజన్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా స్థానికులకు మనోధైర్యాన్ని నింపేందుకే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

గౌలిపురాలో..

గౌలిపురా: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం దక్షిణ మండలం పోలీసులు ఆర్ఏఎఫ్ బలగాలతో కలిసి మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ స్టేషన్ పరిధిలోని నాగులచింత నుంచి ప్రారంభమై, గౌలిపురా, నషేమాన్‌నగర్, మెహర్బాన్, ఇష్రత్ మహల్, హరిబౌలి చౌరస్తా, రాజేశ్ మెడికల్ హాల్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో డీసీపీ సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ జహంగీర్, ఛత్రినాక ఏసీపీ జి.రమేశ్, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ పండరీ, ఎస్సైలు పాల్గొన్నారు.



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ సునిల్‌దత్ తదితరులు